# ఎన్నికల నియమ నిబంధనలపై వ్యాపారస్తులకు అధికారులు అవగాహన కల్పించండి : ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** ఎన్నికల నియమ నిబంధనలపై వ్యాపారస్థులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే య శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అధికారులను కోరారు. సోమవారం జిల్లా కలెక్టరు, ఎస్పీ, ఉన్నతాధి కారులతో కలిసి మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ వా య్యపారస్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యావత్ భారతదేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమ



నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతిఒక్కరు వాటిని పాటించాలని ఆది తప్పనిసరి అన్నారు. అయితే మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌లో ఉన్న అంశాలపై వ్యాపారస్థులకు సరైన అవగాహన లేకపోవడం ద్వారా గత కొన్ని రోజులుగా వ్యాపారస్థుల్లో అందోళనకర పరిస్థితి నెలకొంద న్నారు. వ్యాపారస్థులకు నెలకొన్న సందేహాలను నివృత్తిచేయాలని అధికారులు, వ్యాపారస్థులు, అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని కోరామన్నారు. గత రెండు రోజుల క్రితం పట్టణంలో వ్యాపారస్థులు ధర్నాకు దిగారని మోడల్ కోడ్ అఫ్ కండక్ట్‌పై అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ విషయాలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. వీరందరి పక్షాన నేడు జిల్లా కలెక్టరు. ఎస్పీ, ఇతర అధికారులను కలిసి వివరించడం జరిగిందన్నారు. 90 శాతం పైగా వ్యాపారస్థులు రాజకీయాలకు సంబంధం లేకుండా వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. నిబంధనలప్రకారం ఎలా వ్యాపారం చేసుకోవాలో, ఎటువంటి పత్రాలు వారి వద్ద ఉండాల్లో అనేకమైన సందేహాలు కలిగి ఉండాలని అధికారులు వారికి అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.

## టీజీ.భరత్ వల్లే నగరాభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. స్థానిక మౌర్య ఇన్ హోటల్లో దూదేకుల కుల సంఘ పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గతంలో శంకుస్థాపనతో ఆగిపోయిన దూదేకుల కులస్తుల కమ్యూనిటీ హాల్ ను తాను గెలిచిన తర్వాత పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం పెట్టుకొని కులమతాలకు అతీతంగా గెలిపించాలని ఆయన కోరారు. భరత్ చేస్తున్న ఎన్నికల ప్రచారంపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారు. కొందరు తమకున్న అభిమానాన్ని బహిరంగంగా చాటుతున్నారు. భరత్ రాజకీయ నాయకుడు మాత్రమే కాదని... తమలో ఒకడని అందరికీ అందుబాటులో ఉంటాడని చెబుతున్నారు. ఆయన చేసేదే చేస్తాడు కానీ చేయలేని హామీలు ఇవ్వడని చెబుతున్నారు. మాట ఇచ్చాడంటే కచ్చితంగా నెరవేరుస్తారని చెబుతున్నారు. ముఖ్యంగా గతంలో ఓడిపోయినప్పటికీ తనను నమ్మిన కార్యకర్తల కోసం భరత్ పని చేస్తూనే ఉన్నాడన్నారు. తనకోసం పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉంటున్నారని కార్యకర్తలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు, స్వచ్ఛ కర్నూలు, స్వచ్ఛమైన త్రాగునీరు, అందరికీ అందించడంలో భరత్ మంచి గుర్తింపు పొందారని పలు వార్డులలోని చోటామోటా నాయకులు ప్రకటిస్తున్నారు. కర్నూలు నగర అభివృద్ధికి తన సొంత మేనిఫెస్టోను రూపొందించి ఖచ్చితంగా అమలు చేస్తాడని ప్రజలు నమ్ముతున్నామంటున్నారు. ఏది ఏమైనా టిజి భరత్ గెలుపుతో కర్నూలు నగర అభివృద్ధి సాధ్యమని వారు చెబుతున్నారు. దీంతో టీజీ భరత్ పట్ల ప్రజలలో సానుకూల దృక్పథం నెలకొందని తెలుస్తోంది. ఏది ఏమైనా టిజి భరత్ ప్రచారం చేయడంతో అన్ని సామాజిక వర్గాలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నాయి.

## తిక్కారెడ్డి అడుగులు ఎటువైపు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ముఖ్యంగా చంద్రబాబునాయుడు జైలుకు వెళ్లినప్పుడు నిరసనగా పలు విధాలుగా ఆందోళన చేపట్టి జిల్లాలోనే అత్యధికంగా వైకాపాకు వ్యతిరేకంగా నినాదాలు చేసాడు.. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో తనకే సీటు వస్తుందని, తనను ఎంఎల్ఏగా గెలిపించాలని సంవత్సరం క్రితమే టీడీపీ తరుపున ప్రచారం కూడా చేపట్టారు.. అయితే ప్రస్తుతం టీడీపీ అధిష్టానం మాత్రం మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జీ తిక్కారెడ్డిని కాదని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు మాధవరం రామిరెడ్డి తనయుడు రాఘవేంద్ర రెడ్డికి టికెట్‌ను కెటాయించింది.. కాగా ఎప్పటి నుంచో ఈ నియోజకవర్గంను బీసీలకు కెటాయించాలని ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధిక శాతంలో ఉన్నారని జిల్లా, రాష్ట్రస్థాయిలోని టీడీపీ ముఖ్య నాయకులు అధినేత చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు.. అంతేకాకుండ మంత్రాలయం నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇక్కడ బిసిలకు టికెట్‌ను ఇవ్వలేదని, దీంతో ఎక్కువ శాతం ఉన్న వాల్మీకులకే ఇక్కడ టికెట్ ఇస్తే గెలిచి తీరుతామని ఖరాఖండిగా చెప్పడంతో తిక్కారెడ్డికి కాదని, బీసీ(వాల్మీకు)లకు మంత్రాలయం టికెట్‌ను కెటాయించడం జరిగింది.. ఈ నేపథ్యంలో మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన కెడిసిసీ బ్యాంకు చైర్మన్‌గా పనిచేసిన దివంగత ఆకుల రామిరెడ్డి కుటుంబానికి టీడీపి తరుపున టికెట్‌ను ఇవ్వడం జరిగింది.. దీంతో దిక్కుతోచని స్థితికి తిక్కారెడ్డి పరిస్థితి చేరుకుంది.. అయినప్పటికీ మంత్రాలయం టికెట్ తనకే వస్తుందని ప్రతి మండలంలోని కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారం కూడా చేపట్టారు..కాగా ఇటీవల ఆదివారం ఎమ్మిగనూరుకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మంత్రాలయంను బీసీలకు కెటాయించడం జరిగిందని, ఇందులో భాగంగానే మాధవరం రామిరెడ్డి కుమారుడు రాఘవేంద్రరెడ్డికి ఇచ్చి బీసీలకు సముచిత స్థానం కల్పించామని చెప్పి వేదిక పైకి రాఘవేంద్రరెడ్డిని ఆహ్వానించడంతో ఉత్కంఠకు తెర పడినట్లయింది.. దీంతో మంత్రాలయం టికెట్‌ను వాల్మీకులైన బోయ వర్గీయులు తమ పంతంను నెగ్గించుకున్నారు.. మరీ దశాబ్ద కాలం నియోజకవర్గంలో పార్టీనే నమ్ముకుని బలోపేతం చేసిన తిక్కారెడ్డికి సముచిత గౌరవం లభించలేదు.. దీంతో తిక్కారెడ్డి తన అడుగులు ఎటువైపు వేస్తారోనని సర్వత్ర చర్చనీయాంశంగా మారింది.. ఇన్ని ఏళ్లు పదవులు ఊరించి కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి టికెట్‌ను కెటాయించడంతో అసమ్మతి బావుటా ఎగరవేసాడు..దీంతో టిడిపి పార్టీలోనే ఉంటారా.. లేక పార్టీని వీడుతారా.. లేకపోతే ఒంటరి పోరాటం చేస్తారా అనే విషయం చర్చనీయాంశంగా మారింది..తన అడుగులు ఎటువైపు వేస్తాడోనని భావిస్తున్నారు.. తాను పార్టీపై నమ్ముకున్న ఆశలు ఆవిరి కావడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకుంది..కాకపోతే గతంలో ఉన్న తన మాతృ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ తలుపులు ఈయన కోసం తెరచి ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ నుంచి పిలుపు వచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఈయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని కాంగ్రెస్ తరుపున మంత్రాలయం బరిలోకి దిగుతాడా లేదా ఒకవేళ ఒంటరి పోరాటం అంటే స్వతంత్రంగా పోటీలో ఉంటాడా అనేది తిక్కారెడ్డి భవితవ్యంపై ఆధారపడి ఉన్నట్లు తెలుస్తోంది.దశాబ్ద కాలంపాటు సైకిల్‌పై సవారి చేసిన తిక్కారెడ్డికి సైకిల్‌పై కూర్చొటానికి అవకాశం కల్పించక పోవడంతో సైకిల్‌ను విడిచిపెట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి..ఏది ఏమైనప్పటికి మంత్రాలయం ఎంఎల్ఏ టికెట్‌పై జరిగిన హైడ్రామా చంద్రబాబునాయుడు బీసీలకు ప్రకటించడంతో తెర పడినట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు..

## అల్లూరులో తెలంగాణ పోలీసుల.. అలజడి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గ్రామానికి చేరుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఏ క్షణంలో ఏమి జరుగుతుందోననే గందరగోళం నెలకొంది. అంతలోనే శివానందరెడ్డి మరోమారు సిసిఎస్ పోలీసులతో సరైన పత్రాలు ఉంటే చూపండి, సహకరిస్తానని, కనీసం నోటీసులైనా తెచ్చారా అని వారితో ప్రశ్నిస్తూ అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. కొంతసేపటికి మఫ్టీలో ఉన్న సిసిఎస్ పోలీసులు వారు తమ వాహనంలో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**వారెంట్ లేకుండా ఒక మాజీ ఐపిఎస్‌ను ఎలా అరెస్టు చేస్తారు :**

నందికొట్కూరు నియోజకవర్గంలో రాజకీయంగా ఎదుగుతున్న మాండ్ర శివానందరెడ్డిని ఎలాగైనా అభాసుపాలు చేయాలనే కుట్రతో కొందరు అధికార పార్టీ నాయకులు ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారని తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య, నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, వీరం ప్రసాదరెడ్డిలు అన్నారు. సోమవారం అల్లూరులో మాండ్ర స్వగృహం వద్ద సిసిఎస్ పోలీసులు చేరుకుని మాండ్రను అరెస్టు చేస్తామనడం పట్ల టీడీపీ నాయకులు బ్రాహ్మణకొట్కూరులోని టీడీపీ నాయకుడు గౌరు వెంకటరెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మాజీ ఐపిఎస్‌ను అరెస్టు చేసేందుకు వచ్చిన తెలంగాణ పోలీసులు కనీసం అరెస్టు వారెంట్ కూడా లేకుండా రావడం విడ్డూరంగా ఉందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఒక మాజీ ఐపిఎస్ అధికారిని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. ఏ కేసులో ఎందుకు అరెస్టు చేస్తారని ప్రశ్నించినా అదంతా హైదరాబాద్‌లో చెబుతామంటారేగానీ, విషయం చెప్పకుండా అరెస్టు చేస్తామనడం సబబు కాదన్నారు. తెలంగాణకు చెందిన ఒక పోలీసు ఉన్నతాధికారి ఇక్కడి వైసీపీ నేతలతో చేతులు కలిపి మాండ్ర అరెస్టుకు యత్నించారన్నారు. ఈ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు నందికొట్కూరు నియోజకవర్గంలో విజయం సాధిస్తారని, వారి విజయాన్ని ఎలాగైనా అడ్డుకోవాలనే దురుద్ధేశంతో వైసీపీ నాయకులు తెలంగాణ పోలీసుల సహకారంతో ఈ తతంగం నడిపించారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఇక్కడ మాండ్ర ఆధ్వర్యంలో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఐపీఎస్ స్థాయిలో పనిచేసిన మాండ్ర శివానందరెడ్డికి కూడా పోలీసు లెక్కలు అన్నీ తెలుసన్న విషయాన్ని అధికార వైసీపీ నాయకులు తెలుసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గిరీశ్వరరెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, గుండం మోహన్‌రెడ్డి, జాకీర్‌బాష, షకీల్ అహ్మద్, ఓబుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలో బీసీలకు పెద్ద పీట

**మిడుతూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో బీసీలకు పెద్ద పీట వేయడం జరిగిందని, భవిష్యత్‌లో బీసీలకు మరింత ప్రాధాన్యత ఇచ్చేందుకు సంస్కరణలను ప్రవేశపెట్టేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధం అవుతుందని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని తలముడిపి గ్రామంలో సోమవారం రాత్రి జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్‌లో బీసీలు అంటే అభివృద్ధి అనే స్థాయికి బీసీలను తీసుకెళ్లేందుకు మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక సంస్కరణల ద్వారా ముందుకు అడుగు వేస్తున్నారన్నారు. అదేవిధంగా ఏ రాజకీయ పార్టీ ఇవ్వని ప్రాధాన్యత బీసీలకు తెలుగుదేశం పార్టీ ఇచ్చిందన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని, తాత్కాలిక పథకాలు కాకుండా శాశ్వత పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి సమానంగా ముందుకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుదేనన్నారు. భవిష్యత్‌లో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడును మరోసారి సీఎంగా చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఇందుకు మిత్రపక్ష పార్టీల నాయకులంతా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంఎల్ఏ అభ్యర్థి గిత్తా జయసూర్య, టీడీపీ ప్రధాన నాయకుడు మాండ్ర లింగారెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ కతా రమేష్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్నదానం

**కర్నూలు ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** కర్నూల్ మండలంలోని గార్గేయపురం గ్రామంలో బ్రహ్మం గారి మఠం ఆలయంలోని గార్గేయపురం మాజీ సర్పంచ్ టీ.కౌలుట్లయ్య ఆధ్వర్యంలో అన్నదానం, ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా టి.కౌలుట్లయ్య మాట్లాడుతూ ఎన్నో వందల మైళ్ళ నుండి కాలినడకన శ్రీశైలం యాత్రకు చేరుకునే కన్నడ, మహారాష్ట్ర



భక్తులకు దాదాపు పది సంవత్సరాల నుండి బ్రహ్మంగారి మఠం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు.బ్రహ్మంగారి మఠం ఆలయం నందు శ్రీశైలం వెళ్లే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని కన్నడ భక్తులు తెలిపారు. ఇక్కడ కాలినడకన ఎన్నో వందల కిలోమీటర్ల నుండి వచ్చే భక్తులకు సేద తీరడానికి స్నానాలు ఆచరించడానికి స్నానపు గదులు,మరుగుదొడ్లు, అలసిన భక్తులు సేద తీరడానికి చల్లగా నీడనిచ్చే వృక్షాల మధ్యలో ఆలయం ఈ వాతావరణం భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని కన్నడ భక్తులు తెలిపారు. తెల్లవారుజామున నుండి రాత్రి 11 వరకు ఇక్కడ అన్నదానం జరుగుతుందని కన్నడ భక్తులు తెలిపారు. కాలినడకన వచ్చు భక్తులకు అనారోగ్య సమస్యలకు ఇక్కడ ఉచితంగా మందులు వైద్య పరీక్షలు చేయబడునని వారు ఈ సందర్భంగా తెలిపారు. హరి, సాములు, సిద్దయ్య,వెంకటశివుడు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి

**దేవనకొండ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అక్రమ అడ్మిషన్లు అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాసంవత్సరం పూర్తికాకముందే ప్రభుత్వ



నిబంధనలు తుంగలో తొక్కి యధేచ్చగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నా న్నరన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు రంగురంగుల కరపత్రాలతో విద్యార్థులు,తల్లిదండ్రులను ఆకర్షింపచేసి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వీటన్నింటినీ అరికట్టాల్సిన విద్యా శాఖ అధికారులు యాజమాన్యాల అడుగులకు మడుగులు ఒత్తుతూ వారిచ్చే మామూళ్ల మత్తులో మునిగి తేలుతూ చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వారి కార్యాలయాలకు పరిమితం కాకుండ చర్యలు తీసుకుని యాజమాన్యాలకు హెచ్చరికలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,నాయకులు రవి,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 3న పించన్ల పంపిణీ

**హొళగుంద,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ఈ నెల 3వ తేదీ హొళగుంద మండలంలో పింఛన్ల పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఓ ఆజాద్,హొళగుంద పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ వరుసగా బ్యాంకులకు సెలవులు రావడం వల్ల ఈ నెల 1వ తేదీన అందాల్సిన పించన్ 3వ తేదీన ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల సచివాలయాల్లో పించన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నడవలేని స్థితిలో ఉన్న అవ్వ,తాతలకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి పించన్లు అందిస్తున్నట్లు వారు తెలిపారు. పించన్‌దారులు ఎవ్వరు కూడా అధైర్యపడొద్దని వారు పేర్కొన్నారు.



## 8 నుంచి శ్రీశ్రీ వల్లేలాంబ దేవి తిరుణాల ఉత్సవాలు ప్రారంభం

**- 9న అమ్మవారి రథోత్సవ వేడుకలు**

**కోడుమూరు,ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణ హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీశ్రీ వల్లేలాంబ దేవి తిరుణాల ఉత్సవాలు ఈ నెల 8వ తేదిన ఉదయం గోపూజ,గణపతి పూజ,పుణ్యాహావాచనం,గంగపూజ కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు ప్రారంభమౌతాయని ఆలయ కమిటి చైర్మన్ బరుసు రఘునాథ్‌రెడ్డి చెప్పారు. ఈ ఉత్సవాల సందర్భంగా సోమవారం ఆలయం దగ్గర



కమిటి సభ్యుల సమక్షంలో జాతర ఉత్సవాల పోస్టర్స్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలను గత ఐదేళ్ల నుంచి పట్టణ పెద్దలు,ప్రజల సహకారాలతో వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదిన అమ్మవారి రథోత్సవేడుకలు అంగరంగ వైభవంగా సాగుతాయన్నారు.ఈ ఏడాది కూడా అమ్మవారి తిరుణాల ఉత్సవాలను ఘనంగ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సర్వసిద్ధం చేశామన్నారు. ఈ ఉత్సవాలకు ఆయా గ్రామాల ప్రజలు తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బి.క్రిష్టారెడ్డి,బి.రమేష్‌నాయుడు,రవికుమార్‌రెడ్డి,కరెంట్ మల్లారెడ్డి,పూలవాసు,సాలన్న, నల్లశ్రీను,శ్రీను, హనుమంతు,రవి కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే నిరంతరం కృషి చేయాలన్న జగన్..!

**- పంచాయతీ సలహాదారుడు బండారు అంజి**

**మద్దికెర,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ప్రజల కోసమే నిరంతరం కృషి చేయాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సూచించారని మద్దికెర మేజర్ గ్రామ పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిలను బండారు ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ నిరంతరం ప్రజల కోసమే పని చేయాలని,ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన తక్షణమే వారి సమస్యను పరిష్కరించాలని చేసిన సేవలు,ప్రేమానురాగాలు జీవితాంతం గుర్తుండిపోతాయని పలు సూచనలు,సలహాలు తెలియజేయడం జరిగిందన్నారు.

## ఆల్ టాలెంట్ అవార్డ్స్‌కు ఎంపికైన మమత

**నందికొట్కూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** గత నెల 31న హైదరాబాద్‌లో రుద్ర స్టూడియో ఆల్ టాలెంట్ అవార్డ్స్ ఫంక్షన్‌లో నందికొట్కూరు చిన్నారి మమత యాక్టర్ అవార్డు ప్రార్థన తెలుగు షార్ట్ ఫిలిం అవార్డు దక్కించుకున్నట్లుగా డాన్స్ మాస్టర్ తెలిపారు, అవార్డు కార్తీకదీపం రైటర్ చేతులు మీదుగా అదార్డు అందుకుంది. చిన్నారని పలువురు అభినంధించారు.



## నవోదయ ఫలితాలలో నారాయణ స్కూల్ విజయకేతనం

**- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేష్ ఆచారి**

**ఆస్పరి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :**

నవోదయ పరీక్ష ఫలితాలలో నారాయణ ప్రైమ్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేసిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ ఆచారి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో నారాయణ ప్రైమ్ స్కూల్ విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయ గురుకుల ప్రవేశ పరీక్షకు విద్యార్థులు పరీక్ష రాయగా అందులో నవోదయకు ఒకరు ఆస్పరికి చెందిన రంగన్న మనవరాలు చరిత అలాగే గురుకుల పాఠశాలకు 14మంది విద్యార్థులు సీట్ సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని నారాయణ ప్రైమ్ స్కూల్ దీనికి నిదర్శనమన్నారు. ఇంతటి విజయానికి సహకరించిన విద్యార్థినీలకు,విద్యార్థి తల్లిదండ్రులకు మరియు పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దీప్తి,అకాడమిక్ డీన్ సతీష్‌కుమార్,ఉపాధ్యాయులు ఈశ్వర్,గాయత్రి, రమాదేవి,బాలు,రేష్మ,పద్మావతి, శ్రీదేవి,గంగమ్మ,సంజన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటు వేయండి

**ఆదోనిటౌన్, ఏప్రిల్01, ప్రభాతవార్త;** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, ఆదోని డీయస్పీ శివనారాయణస్వామి ఆదేశాల మేరకు సోమవారం ఆదోని వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, రూరల్ సీఐలు తేజమూర్తి, గోపీ, నరసింహరాజు, నిరంజన్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. పట్టణంలోని



శ్రీనివాసభవన్, పెద్దమసీదు, మరాఠీగేరి, బబ్బులమ్మగుడి, బోయగేరి, టీజీఎల్ కాలనీల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. పోలీసుల భద్రత నడుమ ఓటింగ్ జరుగుతుందని, ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రానున్న జనరల్ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్ఐలు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

## వడదెబ్బ తగలకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**హొళగుంద,ఏప్రిల్ 1,ప్రభాతవార్త**

వడదెబ్బ తగలకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిహెచ్‌సి డాక్టర్ న్యూటన్ ప్రజలకు సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వడదెబ్బ గల కారణాలు జీవక్రియలో భాగంగా ఎక్కువ వేడి ఉత్పన్నం కావడం వల్ల పరిసరాలు ఎక్కువ వేడిగా ఉండడం వల్ల శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ శరీరంలో సరిగా పనిచేయక ఉష్ణోగ్రతలు అమోఘంగా పెరుగుతాయన్నారు. వడదెబ్బకు గల లక్షణాలు ఎండ వేడిమి తట్టుకోలేక తీవ్ర నీరసం,నిరుత్సాహం,చుట్టుపక్కల నుండి వేడిగాలి శరీరం తట్టుకోకపోవడంతో వడదెబ్బ తగులుతుందన్నారు. ఎండవేడిమి నుండి ఇంటికి చేరుకోగానే చల్లని నీరు,కూల్‌డ్రింక్స్‌లు తీసుకోరాదన్నారు. 15ని॥ల తర్వాత వడదెబ్బ తగలకుండ చల్లని పదార్థాలు నిమ్మరసం,మంచినీరు తీసుకోవాలన్నారు. వడదెబ్బ లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

## పేపర్లు దిద్దే కార్యక్రమానికి 292 మందికి మినహాయింపు

**నంద్యాల విద్య, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** జిల్లాలో పదవ తరగతి పేపర్లు దిద్దే కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభమయింది. జిల్లాకు 2 లక్షల జవాబు పత్రాలు వివిధ సబ్జెక్ట్‌ల రూపంలో కేంద్రానికి వచ్చాయని జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. నంద్యాలకు దగ్గరలో ఉన్న ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో జవాబు పత్రాలను దిద్దే కార్యక్రమం ప్రారంభమయింది. ఈనెల 8వ తేది వరకు ఈకార్యక్రమం కొనసాగుతుంది. జిల్లాలో వివిధ ఆరోగ్యరీత్యా కారణాలతో మెడికల్ సర్టిఫికెట్ పొందుపరిచిన 292 మంది ఉపాధ్యాయులకు పేపర్లు దిద్దే కార్యక్రమం నుండి మినహాయింపు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ అయిన ఇంగ్లీషు, బయాలాజికల్ సైన్స్, మెథమెటిక్స్, తెలుగు, ఫిజిక్స్, సాంఘీకశాస్త్రం, హిందీ సబ్జెక్టులు దిద్దేకార్యక్రమంలో వీరందరికి మినహాయింపు ఇచ్చామన్నారు. జవాబు పత్రాలు దిద్దే కార్యక్రమంలో నిబంధనల మేరకు పేపర్లు దిద్దాలని చీఫ్‌లకు అదేశించారు.



## దీర్ఘకాలిక రోగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వండి

**నంద్యాల విద్య, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వికలాంగులుగా వున్న కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు, చిన్నపిల్లల తల్లులకు, పదవి విరమణకు సమీపంలో ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర



ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజామ్ బేగ్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డిలు జిల్లా రెవిన్యూ అధికారి పద్మజను కోరారు. ఎన్నికల కమిషనరు ఉత్తర్వులకు నిబంధనలకు వ్యతిరేకంగా సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని వారిపై ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా రెండవ దశ శిక్షణ నాటికి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అదేశాలు ఇస్తామని తెలిపారు. దీర్ఘకాలిక రోగాలు ఉన్న ఉపాధ్యాయులు ఏవరు అందోళన చెందాల్సిన అవసరం లేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, ప్రసాద్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి ఏర్పడకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు

**నందికొట్కూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లుగా మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలో నీటి సమస్య, పారిశుధ్యం, పనులపై సంగయ్యపేట,కోటావీధి, సూర్యనారాయణ దేవాలయం ప్రాంతం, ఏబియం పాలెంలో ఆయన పర్యటించి పనులు పరిశీలించారు. బోర్లలో నీటి



పరిణామం ఎక్కువ ఉన్న వాటిని గుర్తించి వాటిలో మోటార్లు బిగించి మెయిన్ పైపులైన్లకు కలిపి నీటి సమస్య లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. అలాగే పట్టణంలో ఎక్కడ శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధపెట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, ఫిట్టర్ రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నిసేవలలో కెల్లా అన్నప్రసాద సేవ చాల గొప్పది

**కర్నూలు విద్య, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** అన్నిసేవల్లో కెల్లా అన్నప్రసాద సేవ చాల గొప్పదని విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ అన్నారు. శ్రీబాలాజీ సేవా ట్రస్ట్ వారు కర్నాటక నుంచి శ్రీశైలంకు పాదయాత్ర



చేయు భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాలినడకన వెళ్లె భక్తులకు అన్నదానం చేయడం ఇంకా ఎంతో పుణ్యమైందని గోరంట్ల రమణ పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీభరత్‌మాత ప్రకండ అధ్యక్షులు మొగిలి రవీంద్రగౌడ్ ప్రాంత కోశాధికారి సందడి మహేష్, రాష్ట్ర బజరంగదళ్ కన్వీనర్ టి ప్రతాపరెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఈపూరి నాగరాజు, కార్యనిర్వాహకుడు శ్రీభరత్‌మాత ప్రఖండ కార్యదర్శి శివకోటి చంద్రశేఖర్, బాలాజీ సేవా ట్రస్ట్ గౌరవ సలహాదారులు వేమారెడ్డి ధనుంజయరెడ్డి, ఎం శ్రీకాంత్‌లు పాల్గొన్నారు. మాతృశక్తి ఈకార్యక్రమాన్ని ఈరోజు ఏడు రోజులు నిర్వహించడం జరుగుతుంది

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను ఆదుకోవాలి

**- ఏపి వ్యవసాయ కార్మిక సంఘం,రైతుసంఘం జిల్లా నాయకులు లింగన్న,హనుమంతు**

**ఆలూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** గత రెండ్రోజుల క్రితం మండల పరిధిలోని హులేబీడు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారని ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం,రైతుసంఘం జిల్లా నాయకులు లింగన్న,హనుమంతులు అన్నారు. సోమవారం వారు హులేబీడు గ్రామంలో పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హులేబీడు గ్రామం నుండి చిప్పగిరి మండలానికి కూలీ పనుల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా హత్తిబెళగల్ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా,20మంది వరకు కాళ్లు,చేతులు విరిగి గాయాలపాలయ్యారన్నారు. అయితే ఇప్పటివరకు ఆలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు ఎవ్వరు కూడా భాదిత కుటుంబాలను పరామర్శించకుండ వారికి ఎటువంటి సహాయం అందించలేకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.25లక్షలు పరిహారం అందించాలని అలాగే ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు ప్రతిఒక్కరికి రూ.1లక్ష అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి వైఎస్సార్ భీమా డబ్బులు వెంటనే చనిపోయిన కుటుంబాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస తాలుక నాయకులు కృష్ణ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు



**బండిఆత్మకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రజలకు, యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీశైలం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మండలంలోని పరమటూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సాయిబాబా రెడ్డి అధ్వర్యంలో వైఎస్సార్‌సీపీకి చెందిన నాగేశ్వర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి, మౌలాలిరెడ్డి, నారాయణ, శ్రీనివాసులాచారి, నాగేశ్వర్‌రావు, రమణారెడ్డి, లక్ష్మీనాగమద్దిలేటి 10 కుటుంబాలు అధికార వైసీపీ పార్టీని వీడి సోమవారం టిడిపిలో చేరారు. వీరికి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండలానికి చెందిన ఏ కోడూరు గ్రామంలో మిదుతూరి హరికృష్ణ, ఎస్‌కె అఖీల్, ఎం సుధాకర్‌తో పాటు 15 కుటుంబాలు టిడిపి నాయకులు వైవి సుబ్బారెడ్డి అధ్వర్యంలో వేల్పనూరులో బుడ్డా అధ్వర ్యంలో టిడిపిలో చేరారు. బుడ్డా వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో యువత ప్రజలు రాష్ట్ర అభివృద్ధి, మహిళాభివృద్ధి జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. జగన్‌కు ఒక్కఛాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఇంకోసారి అవకాశం ఇవ్వబోమని పార్టీలో చేరిన టిడిపి నాయకులు అన్నారు. బుడ్డాను ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యంగా పనిచేస్తామని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు.

## డెంగీతో హడలెత్తుతున్న వెంగల్‌రెడ్డిపేట గ్రామస్థులు



**బండిఆత్మకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** బండి ఆత్మకూరు మండలంలోని వెంగళ్‌రెడ్డి పేట గ్రామంలో డెంగ్యూ, విష జ్వరాలతో గ్రామస్థులు బెంబేలెత్తిపోతున్నారు. గత కొన్ని రోజుల నుంచి గ్రామంలో వంద మందికిపైగా జ్వరాలురావడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామంలో చిన్నపిల్లలకు డెంగీ జ్వరం రావడంతో తల్లిదండ్రులు అందోళన చెందుతున్నారు. గ్రామానికి మహేష్, మౌనిక, సుమంత్, భూమా మనోహార్‌రెడ్డి, చిన్న మద్దిలేటి మరికొందరు నంద్యాల్లోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరుగుతుందోనని గ్రామస్థులకు భయాందోళనకు గురవుతున్నారు. గత కొన్ని రోజుల నుండి ప్రజ లు విషజ్వరాల భారీనపడుతుంటే వైద్యాధికారులు మాత్రం అటువైపు చూడడం లేదు. వైద్యాధికారుల పర్యవేక్షణ లోపంతోనే గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కర్నాటక మద్యం పట్టివేత

**నందవరం, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:** అక్రమంగా కర్నాటక మద్యాన్ని తరలిస్తున్న, తీసుకోస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు నందవరం ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. సోమవారం మండల పరిధిలోని నాగలదిన్నె తుంగభద్ర బ్రిడ్జి చెక్‌పోస్టు తనిఖీ చేస్తుండగా ఎమ్మిగనూరు మండలం పార ్లపల్లె గ్రామానికి చెందిన బోయ మునెప్ప పట్టుపడ్డారు. వీరి దగ్గర జాన్సన్ ఒరిజినల్ విస్కీ 480, 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల మద్యం, పేకాట వంటి వాటిలో పట్టుబడిన వారిని ఉపేక్షించేది లేదని అట్టివారిపై క్రిమినల్ కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమృద్ధికి మార్గం



**తుగ్గలి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో కోరమాండల్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్(మనగ్రోమోర్)సెంటర్‌ను రాంకొండ సర్పంచ్ గౌరవ సలహాదారుడు పాటిల్ సుధాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించడం జరిగిందని కర్నూలు జోనల్ మేనేజర్ ఆదినారాయణరెడ్డి,జోనల్ మేనేజర్ మార్కెటింగ్ కిషోర్ జెర్సీ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కోరమాండల్ ద్వారా పెండేకల్ ఆర్ఎస్ చుట్టుపక్కల గ్రామాల రైతులకు వ్యవసాయ మెలకువలను వివరించి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం అర్జించేలా పంటకు సరిపడే మందులను వాడేలా సూచించడం జరుగుతుందన్నారు. ఆరుగాలం పాటు కష్టపడి పనిచేసే రైతన్నలకు ఎంతో మేలు చేకూర్చే విధంగా మన గ్రోమోర్ సెంటర్ ద్వారా అన్నదాతలకు నాణ్యమైన ఎరువులు పెస్టిసైడ్ ్స‌ను సరసమైన ధరలకే అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ బుల్లి శ్రీనివాస్,ఆసిఫ్,పత్తికొండ మేనేజర్ హరిబాబు, పరమేష్,ఖాజా,రామకృష్ణ,బసవ,పెండేకల్ మేనేజర్ భరత్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా ఎద్దుల బండలాగుడు పోటీలు

**:- పోటీలను ప్రారంభించిన వైసిపి యువనేత ప్రదీప్‌రెడ్డి**



**పెద్దకడుబూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఈస్టర్ పండుగను పురస్కరించుకుని స్థానిక ఫాదర్ మనోహార్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలను సోమవారం వైసిపి యువనేత వై ప్రదీప్‌రెడ్డి,పురుషోత్తంరెడ్డి,రామ్మోహాన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి లు ప్రారంభించారు. ఉదయం వివిధ ప్రాంతాల నుండి పోటీలో పాల్గొన్న ఎద్దులు ఉదయం నుండి సాయంత్రం వరకు బండలాగుడు పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీలో విజేతగా నిలిచిన ఎద్దుల యజమానులకు వైసిపి నేతలు నగదు బహుమతులను అందచేశారు. మొదటి స్థానంలో నిలిచిన ఓబులపాటి ఆచారి ఎద్దులకు రూ.30వేలు దాత టిటిడి బోర్డుమెంబర్ సీతారామిరెడ్డి,రెండో స్థానంలో నిలిచిన గుడికల్ దాసు ఎద్దులకు రూ.20వేలు దాత ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,మూడోస్థానంలో నిలిచిన మధన్‌మోహన్‌రెడ్డి ఎద్దులకు రూ.15వేలు దాతలు స్థానిక వైసిపి నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

**--జగనన్నకు మేము సైతం సిద్ధం అని వెల్దుర్తి 76 మంది,చెరుకులపాడులో 18 మంది రాజీనామా..**



**వెల్దుర్తి,ఏప్రిల్1,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి,చెరుకులపాడు గ్రామాల్లోని వాలంటీర్లు సోమవారం జగనన్నకు మేము సైతం సిద్ధం అంటూ వారు మూకుమ్మడిగా రాజీనామా చేశారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శివశంకరప్పకు తమ రాజీనామా పత్రాలను వారు అందించారు.వెల్దుర్తిలో 76 మంది,చెరుకులపాడులో 18 మంది రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.

## సాకులు చూపి ఫించన్లు ఆపడం సరికాదు

**ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం:కె.యి శ్యాంబాబు**



**క్రిష్ణగిరి,ఏప్రిల్1,ప్రభాతవార్త :** వాలంటీర్లలను ఫించన్లు పంచకూడదని ఎన్నికల కమీషన్ ఆర్డర్ చేయడం పట్ల ప్రభుత్వ ఉ ద్యోగులతో పంపిణీ చేయవచ్చునన్నారు.ప్రభుత్వ ఖజాన ఖాళీ కావడం డబ్బు పంచడం చే తకాక డబ్బులు లేక పంపిణీ నిలిపివేసి నిందలు ప్రతిపక్షాలపై వేయడం సరికాదన్నారు.స్థా నిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.ఎక్కడ సరియైన రహాదారులు వేయలేదన్నారు.ముఖ్యమంత్రి గారు బస్సు యాత్రలో వచ్చినప్పుడు ఎమ్మెల్యే దత్తత గ్రామంలో జొన్నగిరిలో ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తే స్పందించే వారు లేరన్నారు.దత్తత గ్రామంలో ఇలాంటి అభివృద్ధి చేస్తే నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి జరిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చునన్నారు.ప్రక్క నియోజక వర్గంలో చెరువులు నింపుకుంటే మన ఎ మ్మెల్యే ఒక్క చెరువు నింపలేదన్నారు.నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పి ఓట్లు అడగాలన్నారు. టి.డి.పి జిల్లా కార్యవర్గసభ్యులు నబిసాహెబ్,మండల అధ్యక్షులు మద్దిశ్రీరాములు,తెలుగుయువత అధ్యక్షులు రఫిసాహెబ్,కార్యదర్శి గురుస్వామి,లీగల్ సెల్ ప్రసా దు,తొగర్చేడు రామాంజినేయులు,శివరాముడు,కాంతన్న తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలో చేరిన 40 కుటుంబాలు



**బేతంచెర్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త:** పట్టణంలోని దుర్గాపేటకు చెందిన వైసీపీ కార్యర్తలు టీడీపీ యువనాయకురాలు కోట్ల చిత్రమ్మ సమక్షంలో సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక టీడీపీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూటం శివ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 40 కుటుంబాలకు కోట్ల చిత్రమ్మ పార్టీ కండువాకప్పి ఆహ్వానించడం జరిగింది. అలాగే పట్టణంలోని 19,9వ వార్డుల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, మండల కన్వీనర్ యల్ల నాగయ్యల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కోట్ల చిత్రమ్మ పాల్గొన్నారు. నిజాయితీకి మారుపేరైనా రైతు బిడ్డ కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని ఓటువేసి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఓటర్లను ఆమె కోరారు. ఆయా కార్యక్రమాల్లో కోట్ల గిరిధర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, బుగ్గన మాధవీరెడ్డి, రాష్ట్ర ముస్లిం ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీరుల్లాబేగ్, బుగ్గన ఆనంద్‌రెడ్డి, భీమేశ్వరరెడ్డి, భూపాల్‌రెడ్డి, బుక్కాపురం, అంబాపురం సర్పంచ్‌లు నాగరాజు, శ్రీనివాసుల యాదవ్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పించన్లు ఇవ్వకుండ ఏప్రిల్ ఫూల్ చేసిన సిఎం

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ప్రతి నెలా 1వ తేదీన వృద్దులు,వికలాంగులు,వితంతువులకు పించన్లు పంపిణీ చేసే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏప్రిల్ నెల 1వ తేదీన మాత్రం పించన్లు ఇవ్వకుండ ఏప్రిల్ ఫూల్ చేశాడని టిడిపి నేత నరవ రమాకాంత్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈసి ఆదేశాల మేరకు పించన్ల పంపిణీకి వాలంటీర్లను దూరంగా పెట్టాలని ఆదేశాలు ఇవ్వడంతో అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండ నిర్లక్ష్యం చేయడం వల్లే 1వ తేదీన పించన్ అందలేదని ఇందుకు కారణం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం



**ఆదోనిరీగల్, ఏప్రిల్01, ప్రభాతవార్త;** గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎం.డి.నూర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 9 గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. 9 గ్యారెంటీల కరపత్రం, డోర్ స్టిక్కర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రానికి 10 యేళ్ల పాటు ప్రత్యేక హోదాను అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. మహిళా మహలక్ష్మి, ప్రతి పేద మహిళకు ప్రతినెలా రూ.8500 ఇస్తామని, యేడాదికి రూ.లక్ష వరకు ఇస్తామన్నారు. మహిళకు భరోసా ఇచ్చే పథకం ఇది అని చెప్పారు. రైతులకు రుణమాఫీ రూ.2 లక్షల వరకు చేస్తామన్నారు. పెట్టుబడి మీద 50 శాతం లాభంతో కొత్త మద్దతు ధర, ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కనీస వేతనం, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తామని, రూ.4 వేలు చొప్పున ఒక్కొక్కరికీ పింఛన్‌ను అందిస్తామన్నారు. వికాలాంగులకు రూ.6 వేలు పింఛన్ చెల్లిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుప్పగల్ అయ్యప్ప, తుని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నెట్టేకల్ హనుమంతు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు నిసార్‌అహ్మద్, ఆదోని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు దాదా ఖలందర్, అసదుల్లా అల్తాఫ్ హుసేన్, సిరాజ్ పాల్గొన్నారు.

## రెడ్లను ఏకపక్షంగా చూడకండి -ఎల్ఎల్‌సి మాజీ డైరెక్టరు



**నందవరం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** సమాజంలో అన్ని కులాల మాదిరిగానే రెడ్లు ఒక కులానికిచెందిన వారు అంతేకాని రెడ్లు ఒకే పార్టీకి చెందిన వ్యక్తులు. రెడ్లు అన్ని పార్టీల్లో రాజకీయం చేస్తున్నారు. కానీ కొంత మంది రాజకీయ స్వార్ధపరులు రెడ్లను ఏకపక్షంగా చుస్తున్నారని హాలహర్వి మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొన్నిరోజుల క్రితం వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక రెడ్లకు ప్రత్యేక సమావేశ సభను ఏర్పాటు చేసింది. ఐదు సంవత ్సరాలు కర్నూలు జిల్లా ఎంపీగా గెలిచిన బుట్టా రేణుక ఏ ఒక్కరోజుకూడ రెడ్ల పక్షాన మాట్లాడిన మాట లేదు. రెడ్లకు ఇచ్చిన హామిలు నెరవేర్చలేదు. అమ్మకు అన్నం పెట్టని కొడుకు చిన్నమ్మకు బంగారు గాజులు తెచ్చి ్చనట్లుగా అధికారంలో ఉన్నప్పుడు ఏమిచేయలేకున్నా తమస్వార్థం కోసం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచినందుకు రెడ్లకు కళ్యాణమండపం కట్టిస్తామని చెప్పడం చాల అశ్చర్యం వేసో ్తంది. ఎన్నికల వచ్చినప్పుడు మాత్రమే ప్రతిగ్రామంలో రెడ్డి గుర్తుస్తోరా దాదాపు 40 సంవత ్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే కేశవరెడ్డి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచినా నియోజకవర్గంలో ఏ ఒక్క రెడ్డికి కూడ పదవి ఇవ్వలేదని ఆ పదవులన్ని తన కుటుంబానికి కూడబెట్టుకున్నారన్నారు. రెడ్లు రాజకీయం పక్కనపెడితే ఆ కళ్యాణ మండపం సొంతగా కట్టించుకునే శక్తి సామర్థ్యం మాలోఉందన్నారు. శ్మశానం కొరకు, వనభోజనం కొరకు ఆహార్నిశలు కృషిచేసిన కష్టపడే రెడ్ల సంఘం నాయకులు వీరికి గుర్తురాలేదా అని ప్రశ్నించారు. రెడ్ల కొరకు కృషిచేసిన కీ.శే.కెఆర్ హనుమంతరెడ్డి, లింగారెడ్డి, అడ్వకేట్ వెంకటరామిరెడ్డి, సోగనూరు వెంకటరెడ్డి వీరు మీకు కనిపించలేదా, గుర్తుకురాలేదా కళ్యాణ మండపం నిర్మాణం కొరకు నావంతుగా రూ.4 లక్షలు ఇస్తానని రెడ్లకుల బంధువులకు తెలియజేశారు. ఇప్పటికైనా రెడ్డి సామాజికవర్గంలో చిచ్చులు పెట్టె నాయకులను గుర్తించి సహకరించే నాయకులను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## వైభవంగా శ్రీ ఉమామహేశ్వరస్వామివార్లకు పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్,ఏప్రిల్1,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్బంగా వైభవంగా పల్లకి మహోత్స వం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్స వ మూర్తులను పల్లకి నందు ఉంచి అందంగా అలంకరించి నందిమండపంలో వేంచేపుచేసి ప్రదోషకాల పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవ నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఛైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథశర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైన ఉచిత వైద్యశిభిరాలు



**ఆత్మకూరు ఏప్రిల్01,ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాని పురస్కరించుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి పాదయాత్రగా కన్నడ భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నారు. గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు అటవీ ప్రాంత సమీపంలో ఓ భక్తుడు మృతి చెందిన విషయం అందరికి తెలసిందే. అయితే జిల్లా వైద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఉచిత వైద్యశిభిరాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం పట్టణంలోని యుపిహెచ్‌సి ఉచిత వైద్యశిభిరంను ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితం చేసిన అధికారుల తీరుపై కన్నడ భక్తాదులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూదురా ప్రాంతాల నుంచి పాదయాత్రగా తరలివస్తున్న కన్నడ భక్తాదులకు పాదయాత్రలో మౌళిక వైద్య సదుపాయాలు కల్పించే విదంగా ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. చింతచెట్టు క్రింద ఉచిత వైద్యశిభిరం సేవలు అందించడంతో రోడ్డుపై వెళ్తున్న కన్నడ భక్తులకు ఈ క్యాంపు కనపడడం లేదు. ఇప్పటికైన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు స్పందించి భక్తులకు ఉచిత వైద్యసేవలు అందించే విదంగా చొరవ తీసుకోవాలని పలువురు కన్నడ భక్తులు పత్రికాముఖంగా తెలియజేశారు.

## వైసిపి పార్టీ వీడి బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరిక



**ఆత్మకూరు ఏ ప్రిల్01,ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శ్రీశైలం నియోజకవర్గంను ఉహించని అభివృద్ధి చేస్తానని టిడిపి అభ్యర్థి, మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముష్టపల్లె గ్రామంలో దాదాపు 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరికలు కొనసాగించారు. ముందుగా గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున్న ర్యాలీగా అహ్వానించారు. మహిళలు హరతులతో స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన వైసిపి పార్టీకి చెందిన రాహుల్‌నాయక్, మల్లీ నాయక్, శివ, కృష్ణ, రాజశేఖర్, మోహన్, రాజుతో పాటు మరికొందరికి టిడిపి కండువ కప్పి సాదరణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శ్రీశైలం నియోజకవర్గంను అభివృద్ధి చేసే విదంగా ముందుకు వెళ్తానని అన్నారు. మరోసారి ఎంఎల ఏ అభ్యర్థిగా అవకాశం రావడంతో నియోజ కవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే శాసనసభ్యునిగా శ్రీశైలం నియోజకవర్గం నుంచి ప్రజా సమస్యలపై గళం విప్పేందుకు ముందుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, వెంకటాపురం యువ నాయ కులు రాజేంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, రామనర్స య్య, జనసేన నాయకులు శ్రీరాములు, పాల్గొన్నారు.

## మారెమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**తుగ్గలి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రోల్లపాడు తాండ గ్రామంలో నేటి నుండి గురువారం వరకు మారెమ్మ అవ్వ దేవత,గ్రామశీల(బోడురాయి)నాగశీల శిఖర విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం గుండు వేణుగోపాల శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని కడమకుంట్ల వైసిపి నాయకుడు ఊటకంటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. రోల్లపాడు తాండ గ్రామంలో ఆ గ్రామస్తుల కోరిక మేరకు తన సొంత ఖర్చులతో నూతన మారెమ్మ దేవత ఆలయాన్ని నిర్మించి నేటి నుండి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్ననట్లు తెలిపారు. నేడు ఉదయం 7గంటలకు గణపతి పూజ,గోపూజ,చండీయానం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని,3న మంటప దేవత ప్రాతకాల పూజ భీంభమూర్తులకు యంత్రాలకు అభిషేకం,4న కర్త పూజ యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట,కలశ ప్రతిష్ట,హోమాలు,వేద పండితులచే నిర్వహిస్తారన్నారు. దీంతో మూడురోజుల పాటు జరుగనున్న ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామపెద్దలు,భక్తులు హాజరై దేవతామూర్తుల తీర్థప్రసాదాలు,ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## 22న జరిగే మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీ విజయవంతం చేయండి

**పత్తికొండ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** ఈ నెల 22న పట్టణంలో జరిగే మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గెస్ట్‌హౌస్ నందు మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మాదిగలు అభివృద్ధికి నోచుకోక అట్టడుగున ఉంటూ వెనుకబాటు తనానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వాలు మాదిగల అభివృద్ధి,సంక్షేమం,సాధికారత,స్వేచ్ఛ,సమానత్వం కొరకు కృషి చేయాలని ఏప్రిల్ 22న ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## టిడిపి చేరికలపై ఎంఎల్ఏ శిల్పా అసంతృప్తి



**ఆత్మకూరు ఏఫ్రిల్01,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి పార్టీనీ వీడి టిడిపిలో భారీ చేరికలు కొనసాగుతున్న విషయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి ఆపార్టీ నేతలపై చేరికలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ చేరికల్లో వైసిపికి చెందిన నాయకులు కొందరు మాత్రమే పార్టీలో చేరికలు కొనసాగాయని తెలియజేశారు. అనవసరంగా టిడిపి నాయకులు 150 కుటుంబాలు చేరడం జరిగిందని చెబుకోవడం సరైందికాదన్నారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కాంగ్రెస్ పార్టీని శ్రీశైలం నియోజకవర్గంలో జగన్ సంక్షేమ పథకాలు మళ్లీ అధికారంలోకి తీసుకోని వస్తాయని వివరించారు. నియోజకవర్గంలో గ్రామ గ్రామాలు తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగించడం వైసిపి పార్టీకి భారీ షాక్ అని చెప్పడం, కండువలు వేసిన వారికే మళ్లీ వేసుకుంటూ పార్టీలో చేరికలు అంటూ కొనసాగించడం నామమాత్రమే అని తెలియజేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు రాజామోహాన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్‌మీర్, నాయకులు పువ్వాడి బాస్కర్, మార్కెట్‌యార్డు చైర్మన్ బాలస్వామి, శ్రీపతిరావుపేట సర్పంచ్ పుల్లారెడ్డి, ఇందిరేశ్వరం సర్పంచ్ ఏర్వా నారాయణరెడ్డి, వెలుగోడు మండల ఎంపిపి లాలం రమేష్, వెలుగోడు సర్పంచ్ జయపాల్, వైసిపి నాయకులు మండల జేఏసి కన్వీనసర్ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, ముష్టపల్లె నాయకులు రవినాయక్, కౌన్సిలర్లు మారుబోతుల విజయ్, బోయలక్ష్మమ్మ, కలిముల్లా, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్రస్థాయి పాలబండలాగుడు పోటీలు



**కొత్తపల్లి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండలంలోని ఎం.లింగాపురం గ్రామంలో సోమవారం గుడ్ ఫ్రైడే పునరుత్థాన పండగ సందర్భంగా సి.యస్,ఐ సంఘపెద్దలు మరియి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో హోట్టహాసంగా నిర్వహించారు.ఈ పోటీలను డా.చంద్రశేఖర్ ప్రారంభించారు.ఈ పోటీలలో 16 జతల ఎద్దులు పాల్గొన్నాయి.ఈ పోటీలలో గోపాల్ గౌడు కర్నుల్ మండలం పి.రుద్రవరం గ్రామానికి చెందిన వృషభములు 3425 అడుగులు లాగి ప్రదజమ బహుమతి రూ.40 వేలు,రమేష్ నాయుడు వెల్దుర్తి మండలం కలుగోట్ల గ్రామానికి చెందిన వృషభములు 3300 అడుగులు లాగి ద్వితీయ బహుమతి రూ.30 వేలు,భోగాది సుదర్శన్ దువ్వురు మండలం దాసరిపల్లె గ్రామం కంబైండ్ షెక్ అల్లబకాస్ రుద్రవరం మండలం అప్పనపల్లె గ్రామానికి చెందిన వృషభములు 3042 అడుగులు లాగి తృతీయ బహుమతి రూ.20 వేలు,చాగంటి నాగమోహన రెడ్డి బండి ఆత్మకూర్ మండలం ఏ.కోడూర్ గ్రామానికి చెందిన వృషభములు 2923 అడుగులు లాగి నాల్గవ బహుమతి రూ.10 వేలు, బత్తుల జనార్ధన్ నందికొట్కూర్ మండలం కొణిదెల గ్రామం కంబైండ్,జానకి రాముడు అయిజ మండలం జరదొడ్డి గ్రామానికి చెందిన వృషభములు 2920 అడుగులు లాగి ఐదవ బహుమతి రూ.5 వేలు,నాటూరి నారాయణమ్మ కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన వృషభములు 2700 అడుగులు లాగి ఆరవ బహుమతి రూ.4 వేలు సోంతం చేసుకున్నాయి.ఈ కార్యక్రమంలో సి.యస్,ఐ సంఘపెద్దలు మరియి గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెరవలిలో ఆటో ఢీకొని వృద్దుడు మృతి



**మద్దికెర,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామం నందు తిరునాళ్ల చూడడానికి అల్లుడు పిలిచాడని మామ సహకరించని వయసును నిమిత్తం లెక్కచేయకుండ రంగనాథ స్వామి వారిని దర్శించుకోవడానికి రావడం జరిగింది. అయితే ఆలస్యంగా వివరాలు వెలుగులోకి రావడం జరిగింది. గోనెగండ్ల మండలం ఒంటడుదిన్నె గ్రామంలో నివసిస్తున్న కమ్మరి సీతారామాచారి(70) మార్చి 27న పెరవలి గ్రామంలో రంగనాథస్వామి తిరానాళ్లకు రావడం జరిగింది. రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతుండగా ఏపి21టిటి1575నంబరు గల టాటాఏసి వృద్దుడిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. తక్షణమే అక్కడున్న వారి బంధువులు గుంతకల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమద్యలో మరణించడం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

**:- ఆలూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్**



**ఆలూరు,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** తెదేపా అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆలూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్ అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలం శంకరబండ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు 50కుటుంబాలకు చెందిన ముఖ్య నాయకులు పి నాగేంద్రరెడ్డి,కె నరసింహులు,ఓబులేష్, నితిన్,విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు,రామప్ప,తిమ్మయ్యలు తెదేపాలో చేరారు. వారికి ఆలూరు తెదేపా అభ్యర్థి వీరభద్రగౌడ్ తెదేపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే హోళగుంద మండలంలోని కోగిలతోట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు 60 కుటుంబాలకు చెందిన ముఖ్య నాయకులు ఇటిక వీరేష్,యల్లప్ప,చంద్రశేఖర్,శేఖన్న,కృష్ణ,పరుశురాం,నాగరాజులు పార్టీలోకి చేరారు. వీరికి కూడా వీరభద్రగౌడ్ తెదేపా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో వైకాపా పార్టీకి రాష్ట్ర ప్రజలు బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకుడు గిరిమల్లేష్‌గౌడ్, కోగిలతోట మాజీ సర్పంచ్ గోకర్ణ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ సొమ్మును తనసొంత కాంట్రాక్టర్‌కు దోచిపెట్టిన జగన్

**:-టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి**



**మాధవరం(మంత్రాలయం),ఏప్రిల్ 1,ప్రభాత వార్త:** రాష్ట్రంలోని అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్ సొమ్మును ఎన్నికల కోడ్‌కు విరుద్దంగా తనసొంత కాంట్రాక్టర్‌కుజగన్ దోచిపెట్టాడని నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘ వేంద్రరెడ్డి విమర్శించారు.సోమవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్నతమ స్వగృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.13 వేలకోట్లను తమ కాంట్రాక్టర్‌కు అప్పనంగా అప్పగించాడన్నారు.పెన్షన్ విషయంలో కేవలం జగన్ రాజకీయ ప్రయోజనం ఆశించి రాద్దాంతం చేస్తున్నాడన్నారు.ఇందులో టిడిపికి,ఎన్నికల కమీషన్‌కు ఎటువంటి సం బంధం లేదన్నారు.రాష్ట్రంలో 6.35 లక్షలు ఉన్న సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ పంపిణీ చేయ వచ్చన్నారు.జనవరి 23న ఆసరా డబ్బు,ఫిబ్రవరి 16న చేయూత డబ్బు,మార్చి 14న ఈబిసి నేస్తం, ఆరోగ్యశ్రీకి ఇవ్వాల్సిన నిధులు,రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం డబ్బులు నేటివరకు ప్రజల ఖాతాల్లో జమ కాలేదన్నారు.రాబోయే టిడిపి ప్రభుత్వం హయాంలో ప్రతినెల ఒకటో తారీఖున రూ.4000 పెన్షన్ అందిస్తామన్నారు.రాబోయే ఎన్నికల్లో సిఎంగా చంద్రబాబు,మంత్రాలయం ఎంఎల్ఏగా నేను అనగా రాఘవేంద్రరెడ్డి తప్పకుండా గెలుసా ్తమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తురెడ్డి,వల్లెపాడు రామిరెడ్డి,బసలదొడ్డి ఈరన్న,రఘునాథ్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి,రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోధనలో మార్పులు తీసుకురావాలి

**పత్తికొండ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** విద్యాబోధనలో మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు అర్ధమయ్యే పద్ధతిలో ఉపాధ్యాయులు భోదించేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని పత్తికొండ ఎంఈఓ-1 తిమ్మారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీకి అనుసంధానంగా విద్యార్థులకు భోదించేలా చూడాలన్నారు. పాఠశాలల్లో టెక్నాలజీకి అనుసంధానంగా విద్యార్థులకు బోధించేలా చూడాలన్నారు. పాఠశాలల్లో ఏవైన ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని,సమస్యలను జిల్లా ఉన్నతాధికారులకు తెలిపి పరిష్కరిస్తామని వివరించారు. ఈ సమావేశంలో ఎంఈఓ-2 రమేష్,ప్రధానోపాధ్యాయులు,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరుబయటే గ్రామ సభ

**- పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించినా తాళాలు అప్పగించని వైనం**

**- అధికారుల సాక్షిగా ఆరుబయట గ్రామసభ**

**కొలిమిగుండ్ల,ఏప్రిల్1,ప్రభాతవార్త:** లక్షలు వెచ్చించి పంచాయతీ కార్యాలయం నిర్మించినా ఆరుబయటే గ్రామసభ నిర్వహించుకోవాల్సిన దుస్థితి కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామంలో చోటు చేసుకుంది. ప్రభుత్వం సుమారు రూ. 20లక్షలకు పైగా నిధులు వెచ్చించి పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించి ఇటీవలే ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించినప్పటికి కాంట్రాక్టర్ కార్యాలయ తాళాలు పంచాయతీకి అప్పగించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. సోమవారం గ్రామ సర్పంచ్ కామిని సుమలత ఆధ్వర్యంలో గ్రామసభ మండల అధికారుల సాక్షిగా పంచాయతీ కార్యాలయం ఎదుట ఆరుబయటే నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధికి సంబంధించి పలు ప్రతిపాదనలను ఆమోదించారు. పంచాయతీ కార్యాలయాన్ని నిర్మించినా పంచాయతీ అధికారులకు కార్యాలయ తాళాలు అప్పగించకపోవడాన్ని గ్రామస్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పరిపాలన సాగే విధంగా చర్యలు చేపట్టాలని కల్వటాల గ్రామస్థులు కోరుతున్నారు.

